WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వ్యక్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్

శుక్రవారం 13 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం

## వరదలతో మానుకోట జిల్లాలో భారీ నష్టం



### కూలిన ఇళ్లు 610, తెగిన రోడ్లు 148

### తాత్కాలిక, శాశ్వత పనుల కోసం రూ.275 కోట్లు అవసరం

### ప్రభుత్వానికి ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖ నివేదిక

ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలతో మహబూబాబాద్ జిల్లాలో జరిగిన నష్టంపై అధికారులు తుది నివేదిక సిద్ధంచేశారు. ఈమేరకు గురువారం రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ నివేదికలను కలెక్టర్‌కు సమర్పించారు. ఆర్‌అండ్‌బీ పరిధిలో జిల్లావ్యాప్తంగా 52చోట్ల రోడ్లు తెగిపోగా 189 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయి. వీటికి గా ను తాతాలిక మరమ్మతుల కోసం రూ.6 కోట్లు, శాశ్వత నిర్మాణాల కోసం రూ. 177.70 కోట్లు అవసరమని నివేదించారు.

## మెనూ పాటిస్తున్నారా?

సౌకర్యాలపై ఆరా తీసిన ప్రావీణ్య

కమలాపూర్ ఎంజేపీలో కలెక్టర్ బస

కలెక్టర్‌కు తప్పని కరంటు కష్టాలు



## తెలంగాణలో ఫ్యాక్షనిజానికి తెరలేపారు

ఇందిరమ్మ రాజ్యంతో ఎమ్మెల్యేలకు రక్షణ కరువు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



దేవరుప్పుల

తెలంగాణలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఫ్యాక్షనిజానికి, రౌడీ రాజకీయాలకు తెరలేపుతున్నదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని - మిగతా3లో

# మెనూ పాటిస్తున్నారా?

కమలాపూర్, సెప్టెంబర్ 12: కమలాపూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల బీసీ గురుకుల విద్యాలయంలో కలెక్టర్ ప్రావీణ్య గురువారం రాత్రి బస చేశారు. జిల్లాలో తొలిసారి బాలికల విద్యాలయంలో బస చేసేందుకు కలెక్టర్ రావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వసతిగృహం, నిత్యావసర సరుకులు, వంట గదిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మెనూ ప్రకారం అన్నీ ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గురుకుల పాఠశాల లేదా హాస్టల్‌లో బస కార్యక్రమంలో భా గంగా వచ్చినట్లు తెలిపారు. ఉదయం వి ద్యార్థులతో మమేకం కానున్నట్లు చెప్పిన కలెక్టర్.. స్మాట్ విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటిస్తూ భోజనం చేశారు. అయితే కలెక్టర్ గురుకులంలో ఉండగానే 7:38 నుంచి 7:43 గంటల వరకు విద్యుత్ స రఫరా నిలిచిపోయి చీకటి అలుముకుంది. ఐదు నిమిషాల పాటు కరంటు పోవడంతో అధికారులు కంగారుపడ్డారు. కార్యక్రమం లో ఆర్డీవో వెంకటేశ్, డీఈవో వాసంతి, ఎం జేపీ ఆర్సీవో రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ సౌజ న్య, ఎంపీడీవో బాబు, తహసీల్దార్ సురేశ్‌కుమార్ తదితరులున్నారు.

# కాకతీయ భూములపై విజిలెన్స్

**వరంగల్ :** కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ ఫోకస్ పెట్టింది. ఈ మేరకు రెండు రోజులుగా వర్సిటీ చుట్టూ ఉన్న ఆక్రమణలను తేల్చేందుకు సర్వే చేస్తుంది. ముఖ్యంగా సర్వే నెంబర్ 229 భూములలో సర్వే చేసి సరిహద్దు గుర్తించింది. ఇక్కడ ఆక్రమణలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు రెండు రోజులుగా యూనివర్సిటీ చుట్టూ ఉన్న కబ్జాలు తేల్చే పనిలో పడ్డారు. ఇందులో భాగంగా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, గ్రేటర్ వరంగల్ టౌన్ ప్లానింగ్, కాకతీయ యూనివర్సిటీ డెవలప్ మెంట్ ఆఫీసర్స్ తో కలిసి విజిలెన్స్ అధికారులు జాయింట్ ఇన్ స్పెక్షన్ చేస్తున్నారు. ప్రధానంగా ఎప్పటి నుంచో ఆరోపణలున్న సర్వే నెంబర్ 229 భూములపై ప్రత్యేక దృష్టి పెట్టారు. బుధవారం ఆ సర్వే నెంబర్ చుట్టూ పక్కల ఉన్న బౌండరీలను గుర్తించారు. ఆ భూమిలో ఆక్రమణలు ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.కాకతీయ యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో కుమార్ పల్లి, లష్కర్ సింగారం, పలివేల్పుల గ్రామాల పరిధిలోని 673.12 ఎకరాల భూమిని సేకరించారు. కానీ కేయూ క్యాంపస్ చుట్టూ సరైన విధంగా రక్షణ లేని కారణంగా ఆక్రమణలు వెలిశాయి. ముఖ్యంగా కుమార్ పల్లి శివారులోని 229 సర్వే నెంబర్, పలివేల్పుల శివారు 412, 413, 414, లష్కర్ సింగారం శివారు 34 సర్వే నెంబర్ లో కూడా కబ్జాలు జరిగాయనే ఆరోపణలున్నాయిఇదిలా ఉంటే కేయూ అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ బాబుతో పాటు మరికొంతమంది కుమార్ పల్లి శివారు 229 సర్వే నెంబర్ లోనే ఇళ్లు కట్టుకుని ఉంటున్నారనే ఆరోప ణలున్నాయి. దీంతోనే గతంలో వివిధ విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపట్టారు. రూ.కోట్లు విలువైన యూనివర్సిటీ భూములను అధికారులే నొక్కేస్తున్నారంటూ నిరసనలు కూడా కొనసాగించారు. ఆ తరువాత అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యూనివర్సిటీ టీచర్స్(అకుట్) అధ్యక్ష, కార్యదర్శులు ప్రొ.శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ మామిడాల ఇస్తారి ఆధ్వర్యంలో ఇదివరకు వీసీతో పాటు ప్రజాప్రతినిధులకు విన్నవించారు. గత ప్రభుత్వ పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తరువాత మరోసారి ఇన్చార్జ్ వీసీ వాకాటి కరుణతో పాటు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీకి కూడా ఫిర్యాదు చేశారుఅకుట్ ఫిర్యాదుతో పాటు కాకతీయ యూనివర్సిటీ ఇన్చార్జ్ వీసీ వాకాటి కరుణ విజ్ఞప్తి మేరకు విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు కాకతీయ యూనివర్సిటీపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. విజిలెన్స్ సీఐలు రాకేష్, అనిల్ ఆధ్వర్యంలో గత నెల 31వ తేదీన మొదటి దఫా జాయింట్ ఇన్ స్పెక్షన్ నిర్వహించారు. కేయూ అధికారులతో పాటు మున్సిపల్, రెవెన్యూ, సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ తదితర శాఖల అధికారులతో కలిసి సర్వే చేపట్టారు.ఇదిలాఉంటే వర్సిటీ భూముల్లో ప్రధానంగా కుమార్ పల్లి శివారు సర్వే నెంబర్ 229 లో కేయూ అధికారి అయిన అశోక్ బాబు ఇల్లు ఉండటంతో ఆఫీసర్లు ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నారు. ముఖ్యంగా ఇదే సర్వే నెంబర్ పై ఆరోపణలు ఎక్కువగా ఉండటంతో రెండు రోజులుగా అదే ల్యాండ్ లో అధికారులు సర్వే జరుపుతున్నారు. మంగళవారం సర్వే నెంబర్ 229 భూమిని పరిశీలించిన విజిలెన్స్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కేయూ, మున్సిపల్ అధికారులు.. బుధవారం డీమార్కేషన్ చేపట్టారు. ఈ మేరకు సర్వే నెంబర్ 229లో పెద్ద ఎత్తున ఆక్రమణలు జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు.ఆఫీసర్లు కబ్జాగా గుర్తించిన సర్వే నెంబర్ 229లో చాలా వరకు ఇళ్లు వెలిశాయి. కాగా బుధవారం జాయింట్ ఇన్ స్పెక్షన్ టీమ్ అధికారులు హద్దులు గుర్తించి మార్కింగ్ వేయడంతో అక్కడ ఇల్లు కట్టుకుని ఉంటున్న వారిలో గందరగోళం మొదలైంది. ఇదిలాఉంటే ఓ వైపు సర్వే జరుగుతుండగా.. మరోవైపు కబ్జా ఆరోపణలున్న ఇళ్ల యజమానులకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు నోటీసులు కూడా జారీ చేశారు. దాదాపు 76 మందికి నోటీసులు అందజేశారు. దీంతో అందులో కొంతమంది కోర్టుకు వెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలాఉంటే ఇప్పుడిప్పుడే కాకతీయ యూనివర్సిటీ భూముల ఆక్రమణల వ్యవహారం ఓ కొలిక్కి వస్తుండటంతో భూఆక్రమణ దారుల్లో కలవరం మొదలైంది. కాగా కాకతీయ యూనివర్సిటీ చుట్టూ సమగ్ర భూసర్వే నిర్వహించి, అన్యాక్రాంతమైన భూములను కబ్జా చెర నుంచి విడిపించేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని వర్సిటీ విద్యార్థి సంఘాల నేతలతో పాటు అకుట్ ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు




## వరదలతో మానుకోట జిల్లాలో భారీ నష్టం

**మహబూబాబాద్ :** ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలతో మహబూబాబాద్ జిల్లాలో జరిగిన నష్టంపై అధికారులు తుది నివేదిక సిద్ధంచేశారు. ఈమేరకు గురువారం రోడ్లు భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ నివేదికలను కలెక్టర్‌కు సమర్పించారు. ఆర్అండ్‌బీ పరిధిలో జిల్లావ్యాప్తంగా 52చోట్ల రోడ్లు తెగిపోగా 189 కిలోమీటర్ల మేర రోడ్లు దెబ్బతిన్నాయి. వీటికి గా ను తాతాలిక మరమ్మతుల కోసం రూ.6 కోట్లు, శాశ్వత నిర్మాణాల కోసం రూ. 177.70 కోట్లు అవసరమని నివేదించారు. అలాగే పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 96 చోట్ల రోడ్లు తెగిపోగా, మరికొన్ని చోట్ల దెబ్బతిన్నాయి. వీటికి తాతాలిక మరమ్మతుల కోసం రూ.3.5 కోట్లు అవసరమని, శాశ్వత నిర్మాణాల కోసం రూ.60 కోట్లు కావాలని నివేదిక సమర్పించారు. ఆర్అండ్‌బీ పరిధిలో 10 చోట్ల బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయని ఇందుకోసం రూ.5 కోట్ల వరకు నిధులు అవసరమని ప్రభుత్వానికి సంబంధించిన శాఖలు నివేదించాయి. అలాగే పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 74 చోట్ల బ్రిడ్జిలు, కల్వర్టులు దెబ్బతిన్నాయని ఇందుకోసం రూ.20 కోట్ల వరకు శాశ్వత నిధులు అవసరమని నివేదించారు.

**మునిగిన ఇండ్లు 1,180**

జిల్లావ్యాప్తంగా 610 పూర్తిగా నేలమట్టం అయ్యాయి. అతి భారీ వర్షాల వల్ల వచ్చిన వరదతో మరిపెడ మండలం ఉల్లేపల్లి, సీతారాంతండా, నెల్లికుదురు మండలం రావిరాల, డోర్నకల్ మండలం దుబ్బతండా తదితర ప్రాంతాల్లో 1,180 ఇండ్లు నీటిలో మునిగాయని వీరికి ఇంట్లోని వస్తువులు కొ ట్టుకుపోగా, మరికొంత తడిసి ముద్దయ్యాయని నివేదిక సమర్పించారు.

**ఎన్పీడీసీఎల్‌కు రూ.3.50 కోట్ల నష్టం**

ఎన్పీడీసీఎల్‌కు రూ.3.50 కోట్ల నష్టం వాటిల్లింది. జిల్లావ్యాప్తంగా 2,189 విద్యు త్ స్తంభాలు, 312 ట్రాన్స్‌ఫార్మర్లు, 170 కిలోమీటర్ల మేర విద్యుత్ తీగలు దెబ్బతిన్నట్లు విద్యుత్ అధికారులు గుర్తించి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు.

## తెలంగాణలో ఫ్యాక్షనిజానికి తెరలేపారు

-మొదటిపేజీ తరువాయి

కొండాపూర్‌లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తన గూండాలతో దాడి చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రతినిధులతో కలిసి కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై న్యాయ పోరాటం చేస్తున్న కౌశిక్‌రెడ్డిని టార్గెట్ చేసి దాడులు చేయించడాన్ని చూస్తే ఇందిరమ్మ రాజ్యంలో ఎమ్మెల్యేకు రక్షణ కరువైనట్లు స్పష్టమవుతున్నదన్నారు. ఓ వైపు కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వం గృహనిర్బంధంలో ఉంచగా, మరోవైపు పోలీసుల ముందే అరికెపూడి గాంధీ, ఆయన అనుచరులు ఇంటిపై దాడులు చేయించడాన్ని చూస్తే తెలంగాణలో ఫ్యాక్షన్ సంప్రదాయానికి, రౌడీయిజానికి బీజాలు పడ్డట్టు అర్థమవుతున్నదన్నారు.

ఇది కచ్చితంగా సీఎం రేవంత్‌రెడ్డి చేయించిన దాడేనని, దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఇలాంటి ఉడుత ఊపులకు భయపడేది లేదని, ఇంతకుమించిన ప్రతిఘటన ఉంటుందని మరవొద్దన్నారు. తెలంగాణ రాజకీయాలంటే ఇన్నాళ్లూ క్రమశిక్షణకు గీటురాయని దేశంలోని ఇతర రాష్ట్రాలు భావించేవని, ఈ సంఘటనతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పట్ల దేశానికి ఏం సంకేతాలు ఇస్తున్నదని ఆయన ప్రశ్నించారు. ప్రజలు తక్కువ సమయంలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని, రానున్నది కేసీఆర్ ప్రభుత్వమని దాడుల లెక్కల తేల్చుతామన్నారు.

## అనారోగ్యంతో మరణించిన దేవేందర్



**గూడూరు(ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 12 :** గూడూరు మండలం చంద్రు గూడెం గ్రామానికి చెందిన కనకారపు దేవేందర్ అనారోగ్యంతో మరణించగా వారి దశదిన కార్యక్రమానికి వెళ్లి వారి చిత్రపటానికి పూల మాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి అలానే వారి కుటుంబానికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్ ,ఎండి అంకుష్, ఎండి హుస్సేన్ ,రాస మల్ల రాములు,టౌన్ యూత్ అధ్యక్షుడు వల్లపు నాగరాజు, ఎండి షాజహాన్ ,పరకాల కళ్యాణ్ ,దోమ శ్రీను,మధుకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 75 కెజీల బియ్యం వితరణ చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొమ్మలు.





**మహబూబాబాద్ జిల్లా (ప్రజా జ్యోతి)12 సెప్టెంబర్** గూడూరు మండలం చంద్రు గూడెం గ్రామంలో నిరుపేద కుటుంబం కు చెందిన మహమ్మద్ అజీజ్ యాకూబ్ పాషా ఇటీవల అనారోగ్యంతో మరణించారు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపుతూ 75 కేజీల బియ్యం సహాయం అందించారు కాంగ్రెసు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ రాసమల్ల యాకయ్య,జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు చంటి స్వామి, జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి ఎం డి రసూల్ ,మైనార్టీ అధ్యక్షుడు ఎస్ డి సయ్యద్ మండల ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్, మండల కార్యదర్శి సూర గంగయ్య,మండల సీనియర్ నాయకులు రాస మల్ల రాములు,మండల శ్రీను, రాచర్ల నాగయ్య టౌన్ కార్యదర్శి సూర శివ,టౌన్ యూత్ అధ్యక్షులు వల్లపు నాగరాజు,వీరస్వామి, మండల మైనార్టీ నాయకులు ఎండి రసూల్, ఎండీ అంకుష్ ,అంజు మాశుక్, యూత్ నాయకులు ఏం డి షాజహాన్ ,శివరాత్రి శ్రీనివాస్,సునీల్,అరకాల కళ్యాణ్ ,దోమ శ్రీను,మధుకర్, కురవిందు కళ్యాణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరో రోజు విఘ్నేశ్వరుడికి పూజలు అందించిన భక్తులు



**నరసింహుల పేట సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు గ్రామాలలో యువకులు, కుల సంఘాల నాయకుల భక్తిశ్రద్ధలతో వినాయకుల విగ్రహ ప్రతిష్టన గ్రామాలలో భారీ ఊరేగింపుల మధ్యన గణనాథులు కొలువులు తీరారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రాల తో పాటు పలు విగ్రహాలతో పాటు, రెడ్మీ గా తయారైన భారీ విగ్రహాలను గ్రామాలలో యువత కుల సంఘాల నాయకులు కొనుగోలు చేసుకుని గ్రామాలలో భారీ ఊరేగింపుతో మండపాలలో వినాయకులను నెలకొల్పారు. మొదటి రోజున, శనివారం ఉదయం నుంచి మండపాల వద్ద మహిళలు, నూతన జంటలు, పిల్లా పాపాలతో గణనాథుని మండపంలో వేదమంత్రాలు మధ్యన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుని పూజల్లో మహిళలు భక్తిశ్రద్ధలతో పిల్లాపాపలతో తిరక్క పూలు, పిండి వంటలు, లడ్డూలు పులిహోర వంటివి వినాయకుడికి పూజలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు. గ్రామాలలో పలు వీధులలో పలు సంఘాల నాయకులు వినాయకుల ఏర్పాట్ల కోసం పెద్ద మండపాలు నిర్వహించి భక్తి పూజలతో పాటు, వ్యాచారచన పోటీలు సైతం నిర్వహిస్తున్నారు. తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించే గణనాథుని పూజలకు మహిళలు ఉపవాస దీక్షలు చేసి పూజలు కొనసాగించడం పట్ల మండపాల వద్ద కన్నుల పండుగగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మండల కేంద్రంలో చౌరస్తా శ్రీ విఘ్నేశ్వర భక్త బృందం ఆధ్వర్యంలో గురువారం నాటికి ఆరో రోజు చేరుకొని ఉదయం 10 గంటలకు మహిళలుశ్రీ విఘ్నేశ్వర స్వామిని దర్శనం చేసుకున్నట్లు మహిళలు తెలిపారు శివాలయం అర్చకులు దేవేందర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మహిళలు సిహెచ్ నాగలక్ష్మి. కొండ బత్తిని అనుసూర్య. సిహెచ్ స్వప్న. అనిత. సోమేశ్వరి. అనూష. తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో గురువారం గాంధీ బజార్. మాల ముత్యాలమ్మ గుడి బజార్. పొట్టి శ్రీరాములు చౌరస్తా పలు యూత్ సంఘాల ఆధ్వర్యంలో విఘ్నేశ్వర మండపాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు భక్త బృందం వారు తెలిపారు.

# గణపతి నవరాత్రుల ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి.



**రాయపర్తి మండలం సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :** స్థానిక ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలంలోని పణ్య నాయక్ తండా,కృష్ణాపురం,వాంకుడోతూతండా,పోతిరెడ్డిపల్లి,కాట్రపల్లీ భూరాహాన్ పల్లి,తేటకుంట తండా,కొండూరు,తిరులమాయపల్లి,గన్నారం,జెతురాం తండా, గ్రామాలలో గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా, ఊరు వాడల్లో వివిధ రూపాలలో కొలువుదీరిన గణనాథున్ని గ్రామ కమిటీల ఆధ్వర్యంలో లంబోధరుడి ప్రత్యేక పూజల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు అన్నదాన కార్యక్రమాలనూ ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి. గ్రామాల్లోకి వస్తున్న జాన్సమ్మ కు, అర్చకులు పూర్ణకుంభలతో, మహిళలు స్థానికులు సాంప్రదాయ కోలాట నృత్యాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు, పలువురు సమస్యలు చెప్పుకోగా, అందరి సమస్యలు, పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అందరి పూజలు,దేవుడు ఆశీస్సులతో వరదల నుండి బయటపడ్డామని, పంటలు బాగా పండి,రాష్ట్రమంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని అందరిపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలని ప్రార్ధించినట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వెంట ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు,యూత్‌నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపీ, పీఎంపి లపై మెడికల్ కౌన్సిల్ దాడులు ఆపాలి




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):** ఆర్ఎంపి, పిఎంపి వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీఎస్ఎంసి) దాడులు ఆపాలంటూ వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ మండల కార్యాలయం ముందు గురువారం ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వైద్యం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, రాత్రనకా పగలనకా వైద్య సహాయం అవసరమైన వారికి సేవలందిస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అలాంటి సేవా దృక్పథం కలిగిన పట్టణ, గ్రామీణ వైద్యులపై టీఎస్ఎంసీ దాడులు తగవని తెలిపారు. వెంటనే ఆర్ఎంపీలకు గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్ఎంపీలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, జీవో 429 ప్రకారం న్యాయం చేయాలని కోరారు. అనంతరం ఖిలా వరంగల్ మండల తాహసిల్దార్ నాగేశ్వరరావుకు మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్ఎంపి సంఘం అధ్యక్షులు నరేంద్రుల శ్రీనివాస్, మండల అధ్యక్షులు రామగొని శ్యాం ప్రసాద్ తో పాటు ఆర్ఎంపీలు బండి రమేష్, రాజేంద్ర ప్రసాద్, మహేందర్, సుధాకర్, తోట రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఆర్ఎంపీలు చేస్తున్న ధర్నాకు బిజెపి నాయకులు పుప్పాల రాజేందర్ తదితరులు సంఘీభావం తెలిపారు.

# గణనాధునికి ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి మండలం సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి**

స్థానిక ఎమ్మెల్యే హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం రాయపర్తి మండలంలోని పాణ్య నాయక్ తండా,కృష్ణాపురం,వాంకుడోతుతండా,పోతిరెడ్డిపల్లి,కాట్రపల్లి భూరాహన్ పల్లి,తేటకుంటతండా,కొండూరు,తిరుమలాయపల్లి,గన్నారం,జెతురాం తండా, గ్రామాలలో గణపతి నవరాత్రి వేడుకల్లో భాగంగా, ఊరు వాడల్లో వివిధ రూపాలలో కొలువుదీరిన గణనాధున్ని గ్రామ కమిటీల ఆధ్వర్యంలో లంబోధరుడి ప్రత్యేక పూజలల్లో ముఖ్య అతిథిగా పాల్గొని, విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పలు అన్నదాన కార్యక్రమాలనూ ప్రారంభించిన స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి .గ్రామాల్లోకి వస్తున్న ఝాన్సమ్మ అర్చకులు పూర్ణకుంభలతో, మహిళలు స్థానికులు సాంప్రదాయ కోలాట నృత్యాలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు, పలువురు సమస్యలు చెప్పుకోగా, అందరి సమస్యలు, పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ అందరి పూజలు,దేవుడు ఆశీస్సులతో వరదల నుండి బయటపడ్డామని, పంటలు బాగా పండి,రాష్ట్రమంత



సుఖశాంతులతో వర్ధిల్లాలని అందరిపై వినాయకుడి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించినట్టు తెలిపారు, నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి వెంట ఈ కార్యక్రమంల బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# జనగామలో ఎవరు మారాలి షాట్ ఫిలిం చిత్రీకరణ


**జనగామ సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**

కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ (సిసిసి జనగామ) అధ్వర్యంలో ఎవరు మారాలి షాట్ ఫిలిం జనగామ పరిసర ప్రాంతాలలో గురువారం చిత్రీకరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ, ఓటరు నిర్ణయం పై ప్రధానంగా ఈ లఘుచిత్రంలో పలు అంశాలు చర్చించి ప్రజలను చైతన్యం, అవగాహన కలిగిస్తారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి చక్కని సందేశాన్ని చిత్రీకరించారు. ఈ లఘుచిత్రం కథ,స్క్రీన్ ప్లే,దర్శకత్వం అయిలా సోమనర్సింహాచారి, డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, సమన్వయ కర్త జి.కృష్ణ, నటీనటులు అయిలా సోమబ్రహ్మాచారి, అయిలా సోమనర్సింహాచారి,లగిశెట్టి ప్రభాకర్,జి.కృష్ణ,దిగోజు నర్సింహాచారి,దిగోజు సాంబయ్య చారి, బత్తోజు సిద్దిరాములు, గంగభవాని,బుదారపు లావణ్య,గొలుసుల ఎల్లయ్య, అంబాల శ్రీనివాస్ గౌడ్, మల్యాల జనార్దన చారి, చిలుమోజు దక్షిణామూర్తి, సాయికిరణ్, శివనాద్ గౌడ్, సాయికుమార్,బన్నీ,హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు జి.కృష్ణ మాట్లాడుతూ సిసిసి జనగామ యూట్యూబ్ ఛానెల్ లో గతంలో నిర్మించిన ముదురుమొగుడు ముద్దుల పెళ్ళాం, తనదాక వస్తే లఘుచిత్రాలు విశేషమైన ఆదరణ వస్తుందని, అదే తరహాలోనే ఎవరు మారాలి అనే సామాజిక ఇతివృత్తంతో తీసిన ఈ లఘుచిత్రాన్ని అదరిస్తారని



విశ్వాసాన్ని వెల్లబుచ్చారు. శనివారం సాయంత్రం ఛానెల్ లో విడుదల చేస్తున్నామన్నారు.చిత్రాన్ని అందరు వీక్షించాలని, లైక్,సబ్స్క్రైబ్, కామెంట్ చేయాలని కృష్ణ తెలిపారు.

# గణపతి ఉత్సవ కమిటీలకు బియ్యం వితరణ



-గార్ల మండల కేంద్రం లో ఉన్న 24 గణపతి ఉత్సవ కమిటీలకు బియ్యం వితరణ చేసిన మాజీ సర్పంచ్,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్

**గార్ల,సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)**

గార్ల గణపతి నవరాత్రుల లో భాగంగా గార్ల మండలం కేంద్రంలో గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, భారతి దంపతులు మండల కేంద్రంలో ఉన్నటువంటి 24 గణేష్ ఉత్సవ కమిటీ లకు ప్రతి ఉత్సవ కమిటీ కి 50 కిలోల బియ్యం వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో గార్ల టౌన్ లో ఉన్న అన్ని వినాయక మండపాలు తిరుగుతూ బియ్యం పంపిణీ చేశారు. బియ్యం వితరణ చేస్తూ ఈ యొక్క బియ్యాన్ని అన్న ప్రసాదం కోసం ఉపయోగించుకోవాలని యువత భక్తి మార్గం లో ఉంటూ ఈ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తి శ్రద్ధలతో ,సేవ గుణం తో ముందుకు



సాగాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని అన్నారు. అలాగే ఉత్సవ కమిటీ సభ్యులు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమం పరిపూర్ణంగా జరిగేటట్లు చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో గట్టు అనంత రాములు,కోట ఉత్తరయ్య, పానుగంటి రాధ, శీలంశెట్టి రమేష్,గాజుల గణేష్, రెడ్డిమల్ల ఉమేష్, రెడ్డి మల్ల సంపత్,కట్ట రమేష్,తాళ్లూరి శ్రీను,రవీందర్,మీగడ శ్రీను, గంగావత్ అరుణ్,చిరుమర్రి చంద్ర శేఖర్,బందారి వెంకట్,యాకూబ్ పాషా, గద్దపాటి నరసింహారావు,గూగులోత్ సాయి కుమార్,అంకెపాక కిరణ్,సంగిశెట్టి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల కాలనీలకు తక్కువ ధరకే కరెంట్ మీటర్లు

- కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, ఏడిఈ సర్వేశ్వర్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం పేదల కోసం తక్కువ ధరకు కరెంట్ మీటర్లు అందిస్తుందని దీనిని పేదలందరు ఉపయోగించుకోవాలని 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, శంభునిపేట సబ్ స్టేషన్ ఏడిఈ సర్వేశ్వర్ అన్నారు. గురువారం ఎం ఎం నగర్, గిరిప్రసాద్ నగర్ లలో కరెంట్ మీటర్లు లేని కుటుంబాలకు ప్రభుత్వం నుండి మీటర్లు కేవలం రూ.938/-లకే మీటర్లు ఇస్తున్న కార్యక్రమాన్ని కాలనిలో విద్యుత్ ఏడిఈ, ఏఈ, లైన్ మన్, సిబ్బంది లతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులు చేయించడం జరిగింది. అనంతరం ప్రజలను ఉద్దేశించి కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్, ఏడిఈ సర్వేశ్వర్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్ల కరెంటును కాలని వాసులందరు లబ్ధిపొందాలంటే అందరు మీటర్లు పెట్టుకోవాలని కోరారు. అందుకు ఇప్పుడు ప్రభుత్వం తక్కువ ఖర్చుకే మీటర్లు ఇస్తుందని అందరు సద్వినియోగం చేసుకొని గృహజ్యోతి పథకాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ ముఖ్య నాయకులు ఎస్డి షబ్బీర్, సింగారపు ఏలీయా, శ్రీనివాస్, ఓర్సు సమ్మయ్య, ఐలయ్య, జగన్, రాజు, రవి లతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కొడారి శ్రీకాంత్ స్మారకార్థం 5 బెంచీల బహుకరణ




**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి :**

కీ: శే: కొడారి శ్రీకాంత్ ఇటీవల మరణించారు. కాగా ఆయన జ్ఞాపకార్థం స్నేహితులు, ఆయన సోదరీమణులు 5 బెంచీలను బహుకరించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని కొడారి శ్రీకాంత్ అనే యువకుడు ఇటీవల మరణించారు. కాగా ఆయనకు ఆత్మీయ మిత్రులైన వేముల కిరణ్ గౌడ్, బండారి రవికుమార్, ఉడుత రాకేష్, మేకల రాకేష్, నవీన్, సోదరీమణులు, మామిడి లావణ్య-వెంకటేష్, జిలావర్ లత-వెంకటేష్ లు 5 బెంచీలను మొగుళ్లపల్లి గ్రామపంచాయతీకి బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆత్మీయ మిత్రుని మరణం తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు.

# గణేష్ నిమజ్జనంనకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- మండల ప్రత్యేకాధికారి యం నీరజ



**పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)**
మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారి యం నీరజ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ గ్రామాల్లో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, లైట్లు ఏర్పాటు చేయాలని, పారిశుధ్యం పనులు సక్రమంగా చేయించాలని, 17 వ తేదీన నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో మొక్కలు నాటించాలని ఆదేశించారు. ఎంపిడిఓ మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ ప్రతి రోజూ ఉదయం 8 లోపు డి ఎస్ ఆర్ అప్ లోడ్ చేయాలి 100% టాక్స్ వసూలు చేయాలని చెప్పడం జరిగింది. అలాగే రేపు అన్ని గ్రామాల్లో డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ ప్రదర్శించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పాక శ్రీనివాస్ , ఏపీఓ సుశీల్ కుమార్, ఈ సి రాజు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.


# గణిత విభాగంలో అధ్యాపకుడికి డాక్టరేట్



**మరిపెడ,సెప్టెంబర్12 (ప్రజా జ్యోతి)**
మరిపెడ ప్రభుత్వడిగ్రీకళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గాపనిచేస్తున్న ఖమ్మం రూరల్ మండలం,ఎం. వెంకటయపాలెం చెందిన కందుల నరసింహారావు కాకతీయవిశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ డిగ్రీని పొందారని ప్రిన్సిపాల్ టీ.జీవన్ కుమార్ తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నర్సింహారావు పీహెచ్డీ పరిశోదనల థీసిస్ ను " స్టడీ అఫ్ డిస్పర్సీవ్ బిహేవియర్ ఆఫ్ వేవ్స్ అండ్ వైబ్రేషన్స్ ఇన్ డిఫరెంట్ ఎలాస్టిక్ సాలిడ్స్"అనే అంశం పై సమర్పించారని తెలిపారు.వారు కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, గణితశాస్త్ర విభాగం ప్రొఫెసర్ కె. సోమయ్య పర్యవేక్షణలో తన పరిశోదనను విజయవంతంగా పూర్తి చేశారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నర్సింహారావు ను ప్రిన్సిపాల్ టీ.జీవన్ కుమార్,అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.సుబ్రహ్మణ్యం, సహాయ ఆచార్యులు డాక్టర్ జి.వెంకయ్య, డి.వెంకటరమణ,డాక్టర్బి.సేత్రం,బి.సురేంద్రరెడ్డిమేఘమాల.జి.వరలక్ష్మి,వెంకన్న,లక్ష్మణ్,రవి మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

# తాకట్టుబెట్టే విధానాన్ని కార్మికులు తిప్పికొట్టాలి

- కార్మికుల సంక్షేమకోసం ప్రజా పోరాటాలు
- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న



**మరిపెడ,సెప్టెంబర్12, (ప్రజా జ్యోతి)**
తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కి ఉపయోగపడే సంక్షేమ బోర్డును బీమా రంగాలకు తాకట్టు పెట్టాలని కేంద్ర ప్రభుత్వంయేచూస్తుందని దానిని కార్మికులు ప్రజా పోరాటాల ద్వారా తిప్పికొట్టాలని సిఐటియుమహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్నపిలుపునిచ్చారు.గురువారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం జరిగింది ఈ సమావేశానికి భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య తో కలిసి దుండి వీరన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1996లో అప్పటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తీసుకొచ్చిన భవన నిర్మాణ కార్మిక చట్టం సెక్షన్ 18 కింద ఉన్న భవనం నిర్మాణ కార్మిక బోర్డును ను కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని వీరన్న ఆరోపించారు.సంక్షేమ బోర్డుని 2014లో ఆనాటి సీఎం కేసీఆర్ దానిని వెల్ఫేర్ బోర్డుగా మార్చి నిధులను దారి మళ్ళించారని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా కూడా దానిని ప్రవేట్ కంపెనీలకు ధర దత్తం చేసి కార్మిక సంక్షేమానికి గండి కొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విధానాలకు నిరసనగా సెప్టెంబరు 10 నుండి 22 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అప్పటికి ప్రభుత్వాలు దిగురాకపోతే ఈనెల 23న చలో హైదరాబాద్ కార్మికులతో పెద్ద ఎత్తున తరలి కార్మిక సంక్షేమ భవనాన్ని ముట్టడించాలని సిఐటియు పిలుపునిచ్చిందని వీరన్న తెలిపారు అందుకు కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే ప్రజా పోరాటాలకు పెద్ద ఎత్తున కదిలి రావాలని కోరారు.

- బీసీడబ్ల్యూ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక..

మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సిఐటియు) భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు కొండఉప్పలయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా గుడిసె శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా కోటపాటి రమేష్ , ప్రధాన కార్యదర్శిగా కోటపాటి సందీప్, కోశాధికారిగా బూర్గుల ఉపేందర్,సహాయ కార్యదర్శిగా దాట్ల సైదులు,గౌరవ అధ్యక్షులుగా అయినాల సైదులు,గౌరవసలహాదారులుగా షేక్ మౌలానా, కమిటీ సభ్యులుగా పులిగుజ్జ లక్ష్మయ్య, సంగం రవి,కోటపాటి గోపి,గోరంట్ల వెంకన్న, తదితరులు ఉన్నారు.

# కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ జిల్లాలోని డిప్యూటీ డిఎం హెచ్వోలు, ప్రోగ్రాం ఆఫీసర్లు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు,సబ్ యూనిట్ ఆఫీసర్లతో జూమ్ మీటింగ్ ద్వారా కీటక జనిత వ్యాధులు మరియు సీజనల్ వ్యాధులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎం హెచ్ ఓ జిల్లాలోని డివిజన్ల వారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా నమోదైన డెంగ్యూ కేసుల వివరాలు తెలుసుకొని వారు చేపడుచున్న డెంగ్యూ వ్యాధి నివారణ కార్యక్రమాలను సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాలోని నర్సంపేట డివిజన్ లో డెంగ్యూ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్నందున సంబందిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, మున్సిపల్ మరియు గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకొని డెంగ్యూ వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో యాంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలని, ఇండ్ల లోపల పైరిత్రిమ్ స్పే స్ప్రే చేయించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బందిచే ఇంటింటి జ్వర సర్వే చేపట్టాలని విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మండలాల పరిధిలోని సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకొని వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ఆంటీ లార్వల్ ఆపరేషన్ లు చేపట్టాలని, నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో సాయంత్రం ఫాగింగ్ చేయించాలని ఆదేశించారు. ప్రజలు కూడా వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా జ్వరం రాగానే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోని చికిత్స పొందాలని కోరారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలని, నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సేవించకుండా తాజాగా వేడిగా ఉన్న పరిశుభ్రమైన ఆహారాన్ని భుజించాలని తద్వారా వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించినచో శాఖ పరమైన చర్యలు తీసుకొనబడునని హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మోహన్ సింగ్, డాక్టర్ పద్మశ్రీ, డిప్యూటీ డెమో అనిల్, ఇన్చార్జ్ ఏఎంఓ శ్రీనివాస్, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎం ఎల్ హెచ్ పి లు, సూపర్వైజర్లు సదానందం, అంజద్, డీడియం నితిన్ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ గణపతి పురుషుల పొదుపు సంఘంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు..

-సంఘానికి పునర్వైభవం తెచ్చిన సంఘం అధ్యక్షులు పేరాల రాజు..అభినందించిన పొదుపు సంఘం సభ్యులు



**సంగెం,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి):**
మండలంలోని రామచంద్రపురం గ్రామంలో శ్రీ గణపతి పురుషుల పొదుపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకునికి రోజురోజుకు భక్తులు బ్రమ్మరథం పడుతున్నారు.ఎన్నడులేని విధంగా పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు పేరాల రాజు వినాయక విగ్రహం ఏర్పాటు చేయడంతొ భక్తులు పొదుపు సంఘం సభ్యులు అనందం వ్యక్తం చేశారు.

# కరోనా గడ్డు కాలంలో అండగా..ఆర్ఎంపీల సేవలు అమోఘం..!

-ఆర్.ఎం.పి పీ.ఎం.పి.లకు వైజ్ఞానిక శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను ఇవ్వాలి
-ప్రభుత్వం మా సేవలను గుర్తించి సహకారం అందించాలి
-జిల్లా కార్యదర్శి కదారి శ్రీనివాస్ యాదవ్ సంగెం మండల అధ్యక్షులు రాజు




**సంగెం,సెప్టెంబర్12(ప్రజాజ్యోతి):** మండలంలో ఉన్న ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించడంలో మా ఆర్ఎంపీ,పీఎంపీల పాత్ర చాలా ఉందని ఆ సంఘం జిల్లా కార్యదర్శి కదారి శ్రీనివాస్ యాదవ్,మండల అధ్యక్షులు అవునూరి రాజు అన్నారు.గురువారం రోజున సంగెం మండలంలోని అంబేద్కర్ సెంటర్లో ఆర్.ఎం.పి పీ.ఎం.పి.లకు వైజ్ఞానిక శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు ఇవ్వాలని,పొందని వారికి శిక్షణ ఇచ్చి అధికారిక సర్టిఫికెట్లను ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక తహసీల్దారుకు వారి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కదారి శ్రీనివాస్ యాదవ్ మండల అధ్యక్షులు అవునూరి రాజు మాట్లాడుతూ..మండలంలో ఉన్న పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులమయిన మీము మా సేవలను మెరుగుపరచాలన్నారు.గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలను అమలు చేసి,ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేయాలని,మా స్థాయిలో వైద్యం అందే విధంగా చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందన్నారు.మండలంలో ఉన్న పేద ప్రజలకు,రాత్రనక,పగలనకా ప్రాథమిక వైద్య సేవలు,సలహాలు అందిస్తు సేవలు చేస్తున్న ఆర్.ఎం.పి,పి.ఎం.పి,గ్రామీణ వైద్యుల బాధలను అర్థం చేసుకొని ఆర్ఎంపి వ్యవస్థకు న్యాయం జరిగే విధంగా అధికారిక చర్యలు తీసుకుకొవాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉంటూ వారికి ప్రథమ చికిత్స అందించి ప్రాణాలు కాపాడుతున్న మమ్మల్ని ప్రభుత్వమే కాపాడాలని అన్నారు.నిరుపేద ప్రజలకు తక్కువ ఖర్చుతో చికిత్స అందిస్తున్నామని అన్నారు.కరోనా కష్టకాలంలో కూడా మండలంలో ఉన్న ప్రజలకు మా వంతు సేవలు నిర్వహించామని తెలిపారు.ప్రజలకు కరోనా వ్యాధి,వైరస్ ల గురించి అవగాహన కల్పించమని,లాక్ డౌన్ లో ప్రజలు ఇంటిలోనే నిర్బంధమైన సమయంలో ప్రజలకు వచ్చే చిన్న చిన్న ఆరోగ్య సమస్యలపై తగు ప్రథమ చికిత్సలు అందించామని అన్నారు.అదేవిధంగా కరోనా సమయంలో కరోనా రాకుండా ప్రజల్లో ఏవిధంగా నియమాలు పాటించాలి,అన్న విషయాలపై అవగాహన కల్పించామని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఆర్.ఎం.పి,పి.ఎం.పి లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించాలని,గతంలో ఆర్.ఎం.పి,పి.ఎం.పిలకు శిక్షణ తరగతులు నిర్వహించి,శిక్షణ తరగతులకు హాజరుకాని ఆర్.ఎం.పి, పి.ఎం.పి లకు మళ్లీ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి అని,మా ఆర్.ఎం.పి.పి.ఎం.పిల పై జరుగుతున్న దాడులని అపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి.పి.ఎం.పి ల జిల్లా ఉపాధ్యక్షులు గంద్రకోట రవి,మండల ఉపాధ్యక్షులు సురేష్,ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ,గౌరవ సలహాదారులు సి.హెచ్.సురేష్,కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలి



-అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలి
-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)** వినాయక నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.గురువారం రోజు మహదేవ్ పూర్ మండలం కాళేశ్వరం లోని రాజరాజేశ్వర వసతి గృహం లో వినాయక నిమజ్జనం ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కిరణ్ కరే తో కలసి రెవెన్యూ, పోలీస్ పంచాయితీ, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, నేషనల్ హైవే, విద్యుత్, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, మత్స్య శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి, కమిటీ సభ్యుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16, 17 తేదీల్లో కాళేశ్వరం వద్ద గోదావరిలో వినాయక నిమజ్జనానికి భూపాలపల్లి, ములుగు, వరంగల్ జిల్లాల నుండి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ఠ మైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు యంత్రాంగం సూచనలు పాటించాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమాలు పర్యవేక్షణకు అధికారులకు విధులు కేటాయించామని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారీగా 24 గంటలు విధులు నిర్వహించాలని తెలిపారు. నిమజ్జనం చేయడానికి రెండు పాయింట్లు అలాగే రెండు క్రేన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని క్రేన్స్ ద్వారానే విగ్రహాలు నిమజ్జనం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అపశ్రుతులకు అవకాశం లేకుండా భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా నిమజ్జనోత్సవం జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని భక్తులు యంత్రాంగం సలహాలు, సూచనలు పాటించాలని పేర్కొన్నారు. ఏర్పాట్లు పర్యవేక్షణ కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూపటిష్ఠ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శోభాయాత్ర కొనసాగే మార్గాలలో పటిష్ఠ మైన నిఘా ఉంటుందని ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ కాలనీలో గణపతి మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు.

-ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి గారు.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,సెప్టెంబర్ 12 :** సుభాష్ కాలనీ 17వ వార్డు లో వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో జరుగుచున్న మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సుభాష్ యూత్ వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపయ్యను దర్శించుకున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వెంట స్థానిక కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్. కో ఆప్షన్ సభ్యులు బేతోజు వజ్రమని భరత్ కుమార్ చారి.(విగ్రహ దాత)కమిటీ సభ్యులు దాసరి బ్రహ్మారెడ్డి, చందుపట్ల వెంకట్ రెడ్డి, మాయ సమ్మయ్య, చుక్క బాలరాజు గౌడ్, భూక్య హీరోలాల్, కొండపాక రాజేష్, శివ, కట్ట నరసింహా చారి, గోగుల శ్రీనివాస్ రెడ్డి, అంబటి భూమయ్య, చర్ల రమేష్, వంగల మోహనా చారి, పుల్యాల తిరుపతి, గుర్రాల రామస్వామి, రాజా రాములు, శ్రీపతి రవీందర్, అనసూరి గణేష్, కూచన కిషన్, తిరుపతి, కుమార్, శ్రీరామ్. మరియు మహిళలు పాల్గొన్నారు.

# రెండు కిలోమీటర్ల కాలినడక ప్రయాణం ఇంకెన్ని రోజులు..

-బ్రిడ్జి పై నుండి బస్సులకు అనుమతి ఇవ్వాలి..!
- కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్

**మరిపెడ,సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంపురుషోత్తమాయగూడెం బ్రిడ్జి దగ్గర వరద తాకిడికి రోడ్డు దెబ్బతిన్న విషయం తెలిసిందే కానీ తాత్కాలికమరమ్మతులుచేపట్టివాహనాలుసాగుతున్నాయని.బస్సులకువ ఎందుకు అనుమతి ఇవ్వటం లేదని కెవిపిఎస్ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే రోడ్డు అధికారులు పనులు చేయకపోవడమే కాక బ్రిడ్జిపై నుండి బస్సుల రాకపోకలను నిలిపివేశారని పేర్కొన్నారు. సూర్యాపేట డిపో బస్సులు పురుషోత్తమ గూడెం స్టేజ్ వద్ద, మహబూబాబాద్ డిపో బస్సులు ధర్మారం పెట్రోల్ బంక్ దగ్గరమళ్లిస్తున్నారని,బస్సులకు అనుమతి ఇవ్వకపోవడంతో రెండు కిలోమీటర్లు కాలినడకన ప్రయాణం చేయలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో వృద్ధులకు చిన్న పిల్లలకు మహిళలకు అవస్థలకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతేగాక స్కూలు పిల్లలకు ఇబ్బందులు పడుతున్నట్లు వెంకటేష్ తెలిపారు.నేషనల్ హైవే అధికారులు తక్షణమే స్పందించి రోడ్డు మరమ్మతులను పూర్తి చేసి మహబూబాబాద్ టు సూర్యాపేట ఆర్టీసీ బస్సులను బ్రిడ్జి పై నుండి వెళ్ళటానికి పర్మిషన్ ఇవ్వాలని కోరారు.



## బాధిత కుటుంబానికి సంగెం మండల కాంగ్రెస్ నాయకుల పరామర్శ..

-నగరబోయిన మల్లయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకొని అండగా ఉంటాం...

-కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకుల భరోసా



**సంగెం,సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**
మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరబోయిన మల్లయ్య యాదవ్ తండ్రి ఇటీవల మృతిచెందిన విషయం తెలిసిందే...కాగా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ,గురువారం రామచంద్రపురం గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబీకులు అధైర్యపడొద్దని,అండగా ఉంటామని భరోసా కల్పించారు.పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి హరిబాబు,కడిదెలా కట్టస్వామీ యాదవ్,మందాటి లక్ష్మారెడ్డి,మెట్టుపల్లి ఏలీయా,డాక్టర్ శ్రీనివాస్ యాదవ్,దౌలత్పాజి గోవర్ధన్,సంగెం మాజీ సర్పంచ్ ఎల్లయ్య,రామచంద్రపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి నరేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి) :**
గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వడుప్సా వరంగల్ జోన్ కు చెందిన కరస్పాండెంట్లు పంచకం నర్సయ్య (అరవింద పబ్లిక్ స్కూల్, రంగశాయిపేట), చాందిని బేగం (సన్ ఫ్లవర్ హై స్కూల్, కొత్తవాడ), సెగ్గోజు రాజేష్ ఖన్నా (విజ్ఞాన భారతి హై స్కూల్, ఆరెపల్లి) లను వడుప్సా వరంగల్ జోన్ అధ్యక్షుడు బొల్లం కనకయ్య ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు బుధవారం సాయంత్రం నగరంలోని కరీమాబాద్ లో గల వాణి విద్యానికేతన్ హై స్కూల్లో ముగ్గురు కరస్పాండెంట్లను పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు.. ఈ కార్యక్రమంలో వడుప్సా వరంగల్ జోన్ ప్రధాన కార్యదర్శి జన్ను విలియం, కోశాధికారి బాలవారి సుధీర్, ముఖ్య సలహాదారు ఎన్ సుధాకర్, సలహాదారు యాద విద్యాసాగర్, ఉపాధ్యక్షులు సింగారపు రాజు, జాయింట్ సెక్రటరీ, ఎండి నజీరుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి ఉస్మాన్ అలీ, అకాడమిక్ కన్వీనర్ ఆర్ అశోక్ కుమార్, ప్రొఫెషనల్ కన్వీనర్ ఆర్ మాధవి, స్పోర్ట్స్ కన్వీనర్ ఎండి ఖలీల్, సోషల్ కన్వీనర్, ప్రెస్ అండ్ మీడియా కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి, సభ్యులు ఎస్ డి సమీర్, టి వెంకటేశ్వర్లు, ఎండి గౌస్ పాషా, ఎస్ మురళి, బండి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవాలి

-జాతీయ విపత్తుగా గుర్తించాలి

-సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్

-సిపిఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా.



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 12 :**
ఇటీవల రాష్ట్రంలో కురిసిన తుఫాను వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్ కు మార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం వరద బాధితులకు తక్షణ సహాయం అందజేయాలని కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ, వరంగల్ ఉమ్మడి జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని ప్రభుత్వం వెంటనే వరద వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు వరదల వల్ల నష్టపోయిన వారికి ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఎన్నడు లేని విధంగా తుపాను వల్ల నష్టపోయిన ఈ విపత్తును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం రైతులను నిరాశరీలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి వరద బాధితుల పక్షాన అండగా ఉంటామని ఈ సందర్భంగా ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా సమితి నాయకులు క్యాథరాజు సతీష్, మాతంగి రామచందర్ నూకల చంద్రమౌళి నేరెళ్ల జోసెఫ్,పీక రవి,తిరుపతి, జోగేషగోలి లావణ్య వనిత,సంధ్య,స్వప్న,రజిత సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతమాత ముద్దుబిడ్డ ప్రపంచ మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి కి విప్లవ జోహార్లు

-నివాళులర్పించిన సిపిఎం జనగాం జిల్లా కమిటీ



**జనగామ జిల్లా సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి ):-**
భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ )అఖిల భారత ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి ఈరోజు మధ్యాహ్నం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఈ సందర్భంగా జనగామ జిల్లా పార్టీ కార్యాలయం పై ఉన్న జెండాను అవగతం చేసి అనంతరం జనగామ చౌరస్తాలో సిపిఎం జిల్లా కమిటీ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభకు జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి మోక కనక రెడ్డి మాట్లాడుతూ భారతదేశ రాజకీయాలలో సమకాలిన నాయకులలో అగ్రగణ్యుడు సీతారాం ఏచూరి అన్నారు. విద్యార్థి దశలో జైన్యూ లో విద్యార్థి ఉద్యమం లో 3సార్లు సాఫి నాయకుడిగా ఎన్నికలలో విజయం సాధించి క్రియాశీలక పాత్ర పోషించి అనంతరం అనంతరం సిపిఎం లో యువ నాయకుడుగా రాజకీయ విశ్లేషకుడిగా అంతర్జాతీయ కమ్యూనిస్టు పరిణామాలను విశ్లేషణ చేసి మార్గ నిర్దేశం చేసిన గొప్ప ప్రజానాయకుడు అన్నారు. అనంతరం పశ్చిమ బెంగాల్ నుండి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై పార్లమెంట్ లో ప్రజా సమస్యలపై బలమెత్తిన గొప్ప పార్లమెంటేరియన్ అన్నారు. అలాగే సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శిగా మూడు గఫాలుగా ఎన్నికై ప్రజా ముందుకు నడిపించడంలో ప్రజలలో తనదైన ముద్రను వేసుకున్నాడు అన్నారు. మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో దేశవ్యాప్తంగా బిజెపిని నిలువరించడంలో ప్రతిపక్ష పార్టీలను ఏకం చేసి బిజెపిని ఓడించడం కోసం కృషి చేయడం జరిగిందన్నారు. ఇలాంటి గొప్ప మహా నాయకుడు మరణించడం పార్టీకి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ సీనియర్ నాయకుడు బొట్ల శ్రీనివాస్ ఎండి దస్తగిరి పాము కృష్ణమూర్తి బొడ్డు కర్ణాకర్,తుడి దేవదానం,పట్టణ కమిటీ సభ్యులు పందిళ్ళ కల్యాణి పల్లెర్ల లలిత, కల్యాణం లింగం,సాఫి జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం,అధ్యక్షుడు దడిగే సందీప్,నాయకులు బ్లెసింగ్ టన్,సురేష్ నాయక్,విష్ణు, సత్తిరెడ్డి,చీర రజిత,వరలక్ష్మి, రజిత,సుగుణ,ఉపేందర్,ఎండీ మైబెల్లి,శ్రీకాంత్, మల్లేష్,ప్రశాంత్,ఎల్లయ్య,ఉప్పలయ్య, లక్ష్మీ, రాజయ్య నరసింహులు ,తదితరులు పాల్గొన్నారు.

# స్టోన్ క్రషర్లను తనిఖీ చేసిన ఏసిపి

**శాయంపేట సెప్టెంబర్ 12 ప్రజా జ్యోతి :**
మండలంలోని మాందారి పేట,పత్తిపాక, ప్రగతి సింగారం గ్రామాలలో ఉండబడిన స్టోన్ క్రషర్లను పరకాల ఏసిపి కిషోర్ కుమార్ శుక్రవారం ఆకస్మిక తనకి నిర్వహించారు. ఇందులో భాగంగా క్రషర్లకు ఉండబడిన లీజ్ అనుమతుల పై మరియు క్రషర్ బ్లాస్టింగ్ల కు వినియోగించే మందు సామాగ్రిని భద్రపరిచే మ్యాగ్జిన్ బాక్సులను పరిశీలించారు. అనంతరం క్రషర్ల అనుమతి పత్రాలను తీసుకొని ఏసీపీ కార్యాలయానికి రావాలని వారికి సూచించారు. అదేవిధంగా ప్రగతి సింగారం బ్రిడ్జి వద్ద గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. గణేష్ నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బ్రిడ్జిపై లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎస్ఐ ప్రమోద్ కుమార్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సతీష్ నరేష్ తదితరులు ఉన్నారు.



# రోడ్డు పనులు ప్రారంభించిన గుడి వంశీధర్ రెడ్డి

**లింగాల గణపురం సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి ):**
మండలంలోని నెల్లుట్ల గ్రామంలో సుమారు రెండు లక్షల వ్యయం తో తాత్కాలిక రోడ్డు పనులను ప్రారంభించిన గుడి వంశీధర్ రెడ్డి ఇటీవల కురిసిన వర్షానికి చెరువు రోడ్డు తాత్కాలిక పనులను ప్రారంభించి మాట్లాడుతూ స్మశాన వాటికకు వెళ్లే రోడ్డు తెగిపోవడంతో ప్రజలు, రైతులు ఇబ్బంది పడుతుండంతో మూడు రోజుల క్రితం గ్రామ రైతులు, ప్రజలు స్థానిక శాసన సభ్యులు కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి 70 లక్షలు అంచనా ప్రపోజ్ లో ఉందని . సుమారు 2 లక్షల అంచనా వ్యాయంతో గ్రామ పంచాయితీ నిధులతో నేడు పనులు పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో నెల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, అధ్యక్షులు కొల్లూరి శివ కుమార్ ,చిట్ల భూపాల్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి దామెరా నాగరాజు , పాక్స్



డైరెక్టర్ గుర్రం బాలరాజు , కొయ్యడ రామలింగం , దామెరా ప్రభాకర్ , మాజీ వార్డు సభ్యులు దామెరా బుచ్చమ్మ ,ఓరుగంటి రాజు, గోరిగే రాజు కడారి శ్రీను , పంచాయితీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి ,పిఆర్ ఏఈ శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు

# డాల్ఫిన్ హాస్పిటల్ ఎదుట బాధితుల నిరసన..

– పాప మరణానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణం అంటూ ఆరోపణ

**హన్మకొండ, సెప్టెంబర్12(ప్రజా జ్యోతి):**
పాప మరణానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ హాస్పటల్ ముందు బాధితులు నిరసన వ్యక్తం చేసిన సంఘటన హన్మకొండ చౌరస్తాలో చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భూపాల్ పల్లి జిల్లా మొగలపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన జన్నే రాజు దంపతుల కుమార్తె సాయి శ్రీ(6) జ్వరంతో బాధపడుతుండగా ఈనెల 9న హన్మకొండ చౌరస్తాలోని డాల్ఫిన్ హాస్పిటల్ లో అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి అడ్మిట్ చేశారు. గత మూడు రోజులుగా వైద్యులు నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ తన పాప మరణానికి కారణమయ్యారని బంధువుల ఆరోపించారు. వైద్యులు సరైన వైద్యం అందిస్తే తమా పాప బతికేదని పాప మృతదేహంతో నిరసన తెలిపారు. బాధితులకు అండగా పలు విద్యార్థి సంఘాలు నిరసనలో పాల్గొనగా విషయం తెలుసుకున్న




హనుమకొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని న్యాయం చేస్తామని నిరసన విరమించాలని కోరారు. ఈ సందర్భంగా తమతో పోలీసులు అతిగా ప్రవర్తించారని విద్యార్థి సంఘాల నాయకుల ఆరోపించారు.

# పాఖాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి కొరకు సహకరించండి!

- గిన్నారపు మురళీ తారక రామారావు
- వర్షం పడితే చాలు 15 గ్రామాలకు రాకపోకలు బంద్
- పాఖాల ఏటి ఉధృతి వల్ల స్తంభించి పోయిన జన జీవనం
- ప్రభుత్వాలు మారినా తీరని సమస్య
- గత ప్రభుత్వం శిలపలకం వేసి మరిచిన వైనం



**గార్ల,సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)**
గార్ల మండలం రాంపురం పాఖాల చెక్ డ్యాం సందర్శించిన తెలంగాణ జన సమితి పార్టీ అధినేత ,ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం పార్టీ శ్రేణులతో పాటు సందర్శించారు. గార్ల మండలం కి ప్రధాన సమస్య మారినటువంటి పాఖల ఏటి పై హై లెవల్ బ్రిడ్జి లేకపోవడం గత 20 సంవత్సరాల నుండి ఇదే సమస్య తో రాంపురం చుట్టుపక్కల గ్రామాలకు ఇది పెద్ద సమస్య వర్షం వచ్చింది అంటే విద్యార్థులకు పాఠశాలకు,రోగులకు ,వ్యాపారస్తులకు,రోజు వారీ కూలీలకు ఏకైక ప్రధాన మార్గం ఇదే ఏరు పోగింది అంటే అన్ని స్తంభించినట్లే గతంలో కొంతమంది ప్రవాహంలో కొట్టుకుపోయి చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయి. కొందరు రాత్రులు పూట ఆటోలతో, ద్విచక్ర వాహనాలతో రాంపురం వెళుతూ కొట్టుకుపోయి కాపాడేవారు లేక తెల్లవారే వరకు అలాగే ప్రవాహంలో రాళ్లను పట్టుకొని సహాయం కోసం అరుస్తూ కేకలు వేసిన రోజులు ఉన్నాయి. ఈ ప్రధాన సమస్యని హై లెవల్ బ్రిడ్జి నిర్మించి సమస్యను పరిష్కరించవలసిందిగా గిన్నారపు మురళి తారక రామారావు ఎమ్మెల్సీ కోదండ రాం కు సమస్య ను వివరించారు. ఆ తర్వాత ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ ఈ సమస్యను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శ్రేణులు,గిన్నారపు మురళి తారక రామారావు బైరి రమేష్,యం నరసయ్య, అంబటి శ్రీను, గోపగాని శంకర్రావు, రాజేందర్ ,మాజీ లెక్చరర్ నాగేందర్, మాజీ టీఎన్జీవో ఖమ్మం జిల్లా నేత కూరపాటి రంగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వైద్యామిత్రులు



**టేకుమట్లసెప్టెంబర్12 ప్రజాజ్యోతిన్యూస్**
మండలకేంద్రంలోని వెంకట్రావుపల్లి గ్రామంలోని ఆర్.ఎం.పి డాక్టర్ గా సేవలు అందిస్తున్న బండఆనంద్ ఇటీవల అనారోగ్యంతోమృతి చెందగావారిస్వగ్రామం కొప్పులగ్రామానికి టేకుమట్ల మండల వైద్యమిత్రులు అందరూవెళ్ళివారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లుఅర్పించి ప్రగాఢసానుభూతి తెలియజేసి ఆర్థిక సహాయం అందజేసినారు. ఈకార్యక్రమంలోఆర్.ఎం.పిపిఎంపిభూపాలపల్లిజిల్లాఅ ధ్యక్షులుకత్తిసంపత్‌గౌడ్,టేకుమట్లమండలఅధ్యక్షులుసుంకరపెల్లిభాస్కర్ ,ప్రధానకార్యదర్శిపెంటరంజిత్,జిల్లా,మండల,వైద్య మిత్రులువజ్జపెల్లి రవీందర్రావు,గొల్లపల్లిసంతోష్‌గౌడ్,ఆడెపుసంపత్,కొత్తులరవీందర్,ఎం డిమక్బూల్,బోనాలసతీష్,నూతి శ్రీనివాస్,పత్తి మల్లేశం,తదితరులు పాలుగోన్నారు.

# జనగామ గణపతి నవరాత్రి మహోత్సవాం పట్టణం లోని 14 వార్డు అంబేడ్కర్ నగర్



**జనగామ జిల్లా సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి ):–**
యువసేన యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఈ రోజు మహా గణపతి హోమం మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ పింకేశ్ కుమార్, ఐ.ఏ.ఎస్. , గౌరవ డి.సి.పి. , ఏ.సి.పి. మరియు గౌరవ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి వి. సుహాసిని , గౌరవ ఆర్డీవో రావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్ , మాధవ్ కుమార్ , అన్నం వాసు , రాము , రాజు మరియు యువసేన యూత్ కమిటీ సభ్యులు అన్నం సత్యపాల్ సి. సి. టూ అడిషనల్ కలెక్టర్ జగదీష్, కృష్ణ, వినయ్, పెద్ది రాజు, సందీప్, హరీష్, క్రాంతి, మహేష్, శ్రవణ్, హరీశ్, సందీప్, విశాల్, నరేష్, తరుణ్ దీపక్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# జెస్సి ప్రశస్త జన్మదిన వేడుకలో కాంగ్రెస్ నాయకులు




**లింగాల గణపురం సెప్టెంబర్ 12 ( ప్రజా జ్యోతి )**
మండలం లో నెల్లుట్ల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు జాస్లీన్ కుమార్తె జెస్సీ ప్రశస్త మొదటి జన్మదిన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన . మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి , దీప్తి గ్రూప్ అఫ్ చైర్మన్ పోరెడ్డి మల్లారెడ్డి, మండల అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ మండల ఇన్చార్జి బూడిద సదానంద గౌడ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్ రెడ్డి , సాదం విజయ్ మనోహర్ , గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ గౌడ్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిటకొూరు సంపత్ , స్టేషన్ గణపురం నియోజకవర్గ అధ్యక్షులు బస్వాగని అనిల్ కుమార్ గౌడ్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు అబ్బాస్ , జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ కాంటెస్ట్ అభ్యర్థి బోనాసి క్రాంతి , నీలం మోహన్ , జీడికల్ దేవస్థానం డైరెక్టర్ శేఖర్ , సీనియర్ నాయకులు దామెర నాగరాజు , కళ్ళెం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రసాద్ తదితరులు.

# ఆర్ఎంపి వ్యవస్థ ఉద్భవించి తరతరాలుగా ప్రజాదరణతో కొనసాగుతుంది




**పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండల కేంద్రం అల్లూరి సీతారామరాజు సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు మండల ఆర్ఎంపి ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం తహసీల్దార్ వెంకటస్వామి కి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపి లపై మెడికల్ కౌన్సిల్ సభ్యులు, వైద్యాధికారులు దాడులు నిర్వహించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అన్నారు. క్వాలిపై డాక్టర్స్ ప్రజలకు అందుబాటులో లేనందున ప్రత్యామ్నాయంగా ఆర్ఎంపి వ్యవస్థ ఉద్భవించి తరతరాలుగా ప్రజాదరణతో కొనసాగుతుంది. ఆర్ఎంపీ వ్యవస్థ రద్దు అయితే కేవలం ఆర్ఎంపీ లు మాత్రమే నష్టపోరు ప్రజలు కూడా అందుబాటులో వైద్య సౌకర్యం లభించక తీవ్ర నష్టానికి గురవుతారు అన్నారు. అందుబాటులో వైద్య సేవలు పొందడం ప్రజల ప్రాథమిక హక్కు. ఆ హక్కుకు భంగం కలిగించడం మెడికల్ కౌన్సిల్ వారికి సమంజసం కాదు అన్నారు. క్వాలిఫైడ్ డాక్టర్లు స్థానికంగా ఉండి వైద్యం చేయక వైద్య సేవలు అందించే ఆర్ఎంపీ లను కూడా వైద్యం చేయవద్దు అంటే గ్రామీణ ప్రజల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏకాంబరం, ఉపాధ్యక్షులు లక్ష్మి నారాయణ, ఆర్ఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫైల్ ఏదైనా పక్కకు పడాల్సిందేనా....?

**-కలెక్టరేట్ కు వచ్చే ప్రజల బాధలు తీర్చేదెవరు...?**
**-విషయం ఏదైనా సమాధానం ఇవ్వడం మరిచిన జిల్లా అధికారుల తీరుకు కారణం ఏమిటి...?**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12(ప్రజజ్యోతి)**
మహబూబాబాద్ జిల్లా ఏర్పడి 6 గురు కలెక్టర్ లు మారిన ఎన్నడూ ఏ కలెక్టర్ వద్ద ఇలాంటి అలసత్వం చూడలేదంటున్నారు కలెక్టరేట్ కు వస్తున్న బాదితులు. సంవత్సర కాలంగా కలక్టరేట్ చుట్టూనే తిరుగుతున్న బాదితులు "ఈ జన్మలో మా పని పూర్తయ్యేనా అంటూ" నిర్వేదనలోనే వెనుదిరుగుతున్నట్లు సమాచారం. తాజాగా వరదల నేపథ్యంలో ఆస్తినష్టం వివరాల కొరకు జర్నలిస్ట్ లు సంప్రదించగా జిల్లాలో ఉన్న జర్నలిస్ట్ లకు సైతం కనీస సమాచారం ఇవ్వకుండా తిప్పుకోవడంలో ఆంతర్యం ఏమిటో ఎవ్వరికీ అర్థం కావడం లేదని జర్నలిస్ట్ లు చర్చించుకున్నట్లు వినికిడి సమాచారం. ఇదొక్కటే కాదు జర్నలిస్ట్ అక్రెడిటేషన్ విషయంలో కొంతమంది విలేకరులు స్థానిక కోర్టును ఆశ్రయించగా అప్పటి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ వారి అర్హతలు పరిశీలించి చూసి ఇవ్వమని ఉత్తర్వులు జారీచేసిన అప్పటి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారిని ఆదేశించగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇస్తానని చెప్పి ఆ అధికారి బదిలీ అయ్యారు. అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల వలన కొంత సమయం వేచి ఉండమని చెప్పినట్లు సమాచారం. కానీ ఎన్నికలు పూర్తయిన తర్వాత వారు ఎప్పుడు కలిసిన తనకు ఆ విషయం గుర్తు ఉందని, ఖచ్చితంగా చేస్తానని చెపుతూనే ఎందుకు ఆలసత్వం ప్రదర్శిస్తున్నారో వారికి కూడా అర్థం కావడం లేదని చెప్పుకొస్తున్నారు కోర్టును ఆశ్రయించిన జర్నలిస్ట్ లు. అక్రెడిటేషన్ కమిటీ కాలం పూర్తైన కావాలని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి కమిటీ సభ్యుల అభిప్రాయాలు అని చెబుతూ కమిటీ మీటింగ్ అని పెడుతూ మరల వారిని ఆయనే రావొద్దు అని చెబుతున్నట్లు సమాచారం. ఇదంతా తెలిసి కూడా కలెక్టర్ కావాలనే ఉద్దేశంతో కమిటీ అభిప్రాయాలు అంటూ మరల కాలయాపన చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో ఎవ్వరికీ అర్థం కావడం లేదు అంటున్నారు కోర్టును ఆశ్రయించిన జర్నలిస్ట్ లు. ఎటువంటి జీతభత్యాలు లేకుండా అనునిత్యం అటు ప్రజలకు ఇటు ప్రజా ప్రతినిధులకు వారధిగా నిలిచే జర్నలిస్ట్ లకు కనీస న్యాయం చేయలేని జిల్లా యంత్రాంగం పరిస్థితి ఇక సామాన్య ప్రజల కష్టాలు ఎలా పట్టించుకుంటారు అని కలక్టరేట్ ఉద్యోగులే బాహాటంగా అనుకోవడం కొసమెరుపు. ఎన్నికల సందర్భంగా కలక్టరేట్ లోని కొన్ని శాఖలకు చెందిన బిల్లులు సైతం ఇంకా ఇప్పటికీ పెండింగ్ లోనే ఉన్నట్లు కలెక్టరేట్ ఉద్యోగులే అనడం వెనుక



ప్రజాజ్యోతి గురువారం 12 సెప్టెంబర్ 2024

ఏకంగా జిల్లా కలెక్టర్ పై ఇన్ని ఆరోపణలా...

-కథనానికి స్పందించిన ,ఉన్నతస్థాయి అధికారులు,నిఘా వర్గాలు.....!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 11(ప్రజాజ్యోతి)
మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఉద్యోగుల గురించి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి సిఎంవో కార్యాలయం అధికారులు అత్యవసరంగా సంబంధిత నిఘా వర్గాలతో వాస్తవిక పరిస్థితులపై ఆరా తీసి నివేదిక తెప్పించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇంత తెలిసిన తర్వాత కూడా ఒకటి రెండు రోజుల్లో చర్యలు తీసుకోక పోతే కొంత మంది ఉద్యోగులు,అధికారుల వేధింపులు భరించలేక జిల్లా కలెక్టర్ ను కలిసి మరల మూకుమ్మడిగా తమ గోడును వెళ్ళబోసుకొనున్నట్లు సమాచారం. తదుపరి చర్యలు తీసుకొని యెడల జిల్లా కలెక్టర్ పేషి ముందే ధర్నా చేస్తారని తొటి ఉద్యోగులు చర్చించుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. సాటి ఉద్యోగికి విలువ ఇవ్వని ఆ అధికారులకు,అసలు మనిషికే విలువ ఇవ్వని అనుకున్నట్లు మొన్నటికి మొన్న పక్కనే ఉన్నా ఖమ్మం జిల్లా కలెక్టర్ సీసీ రఫీ సంబంధిత అధికారులకు సంబంధించి ఓ కార్ డ్రైవర్ కు ఫోన్ చేసి వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మరువక ముందే,మూకుమ్మడిగా మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులకు సంబంధించి కొంతమంది ఉద్యోగుల పై, అధికారులు తమ దుర్బుద్ధి ప్రయోగించడంతో పాటు సంబంధం లేని కార్యాలయాల్లో తిష్ట వేసి ఇతర కార్యాలయ ఉద్యోగులు వచ్చి ఏమైనా సంబంధిత ఇతర శాఖల ఫైల్స్ గురించి అధికారులతో చర్చించినా,వారు ఎందుకు ఈ కార్యాలయానికి వచ్చారనీ,వారితో మీకేంటీ సంబంధం అని,అర్జీ దారులు వచ్చి తమ సమస్యలను అడిగిన ప్రతి సందర్భంలో సమాధానం చెప్తున్న కూడా ఎందుకు టైం పాస్ చేస్తున్నారని తన దుర్బుద్ధితో నానా మాటలు అని,అక్కడ ఉన్నా కుర్చీలు కూడా తీసెంచినట్లు సమాచారం. ఈ

ప్రజాజ్యోతి
11 Sep 2024 - Page 9

ప్రజాజ్యోతి బుధవారం 11 సెప్టెంబర్ 2024

ఏకంగా ఓ జిల్లా కలెక్టర్ పై ఇన్నీ ఆరోపణలా...

అధికారుల ప్రవర్తన చూస్తుంటే గతంలో రజాకారుల పా... తెలంగాణలో కూడా ఇలానే ఉండేదేమో అని ఉద్యోగు... అనుకుంటున్నట్లు సమాచారం. ఈ సంఘటన మొత్తం ఎవరిపై వే... పడుతుందానని ఆ అధికారుల్లో గుండెల్లో గుబులు మొదలైన... విశ్వసనీయ సమాచారం వేచి చూద్దాం ఏ అధికారిపై వేటు పడుతుం... తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నుండి తగు ఆదేశాలు అతి త్వర... వెలువడనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

హాస్యాస్పదంగా ఉందంటున్నారు సామన్య ప్రజలు..ఇదంతా చూసి అసలు ఈ కలెక్టర్ జిల్లాకు వచ్చిన తర్వాత ఎన్ని ఫైల్స్ కదిలాయని అడుగుతున్నారు అధికార ప్రతిపక్ష నేతలు సైతం. సమస్య ఏదైనా సావధానంగా చూద్దాం అనడం వెనుక ఆంతర్యం ఏమిటి...? చూద్దాం చేద్దాం గుర్తుంది అని చెప్పడంలో ఉద్దేశ్యం ఏమిటి...? కలెక్టర్ అంటే జిల్లా ప్రజల అవసరాలు తీర్చే ఒక ప్రభుత్వ అధికారేగా...ప్రభుత్వ అధికారికి జీతం ఎలా వస్తుంది...? సామాన్య ప్రజల పన్నులతో జీతం పొందే అధికారి ఏ పని చేయకున్నా అతనిని ఎందుకు కొనసాగిస్తున్నారు అంటున్నారు సామాన్య ప్రజలు. జిల్లాలో ఎంతో మంది అధికారులపై ఆరోపణలు ఉన్నా ఎవ్వరిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు...దీనంతటికీ కారణం ఏంటి అని ప్రశ్నిస్తూనే 9 నెలల కాలంలో ఆయన ఏం చేశాడు అని అడుగుతున్నారు జిల్లా ప్రజలు. సమాధానమే లేని ఈ చిక్కుప్రశ్నకు కాలమే సమాధానం ఇవ్వాలి అంటున్నారు సామజిక వేత్తలు, కుల సంఘాల నాయకులు జిల్లాలోనీ కొంతమంది ప్రజా ప్రతినిధులు. మరి జిల్లాలోని ప్రజల కష్టాలు తీర్చేది ఎవరు..? ఎప్పుడు..? ఎలా .? అని అనుకుంటున్నారు కలెక్టరేట్ చుట్టూ రోజు తిరుగుతున్న ప్రజలు....

# ఐలమ్మ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదు

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్**




**పాలకుర్తి సెప్టెంబర్ 12( ప్రజా జ్యోతి )**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీర వనిత చిట్యాల ఐలమ్మ పోరాటం, వర్ధంతి సభ గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. గురువారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి సంబంధం లేని బిజెపి ఐలమ్మ పోరాటం, వర్ధంతి సభల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బుధవారం జరిగిన ఐలమ్మ 39వ వర్ధంతి సభ సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శౌర్య యాత్రలో భాగంగా మండల కేంద్రానికి చేరుకోని తెలంగాణ రైతంగా సాయుధ పోరాట ఘట్టలను ప్రజానాట్యమండలి కళాకారులు నిర్వహించడం జరిగిందన్నారు. భూపోరాటల ఫలితంగా దేశంలో భూ సంస్కరణలు రావడానికి నాంది పలికిందన్నారు. ఈ పోరాటంలో 4,000 మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, పోరాటన్ని వక్రీకరిస్తూ విముక్తి విమోచన అంటూ అనేక వక్రభాష్యాలు చేస్తూ ఈ పోరాటం ముస్లింలకు హిందువులకు మధ్య జరిగిన పోరాటమని బిజెపి వక్రీకరించడం సరైన పద్ధతి కాదన్నారు. మహత్తరమైన పోరాటంలో బిజెపి పాత్ర ఏమిటో బిజెపి నాయకులు చెప్పాలన్నారు. ఈ పోరాటానికి మతం రంగు పులిమి ఓట్ల రాజకీయం చేస్తూ మతపరంగా రెచ్చగొడుతూ సాయుధ పోరాటానికి వక్ర భాష్యాలు చెబుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుంనరని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య లో పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను మెరుగుపరచాలి

పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)

పర్వతగిరి మండల పరిధిలోని బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను మెరుగుపరచాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల పలు ప్రైవేటు సంస్థలు మెరుగైన నెట్వర్క్ సేవలు అందించారని, కానీ విపరీతమైన నెలవారి బిల్లులు పెంచడం ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ కు మారామని, కానీ నెట్వర్క్ సేవల వలన తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస నెట్వర్క్ సేవలు అందడం లేదని, మాట్లాడే సమయంలో బయటి వ్యక్తుల మాటలు కూడా ఆగిపోతున్నాయని, అలాగే కరెంటు పోయిన సమయంలో నెట్వర్క్ పూర్తిగా ఆగిపోవడం జరుగుతుందని తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు అప్పుడప్పుడు వినియోగదారులతో ప్రత్యక్షంగా సమావేశాలు నిర్వహించి వినియోగదారుల ఇబ్బందులను తెలుసుకుని మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయాలని కోరుతున్నారు.





# శివ తనయ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద కార్యక్రమం




పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)

పర్వతగిరి మండల కేంద్రం శివ తనయ యూత్ ఆధ్వర్యంలో గుడ్ల వెంకటనారాయణ నిర్వహించిన మహా అన్నప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వరరావు హాజరై మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుమార్, సాంబరాజు, యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ఏఎంసీ చైర్మన్ గా చందుపట్ల రాజిరెడ్డి





-ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చెప్పిన ఏఎంసీ చైర్మన్.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , నాపై ఎంతో నమ్మకంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినందుకు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,రాయపర్తి ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘు నారాయణ, చందుపట్ల రాఘవరెడ్డి, పుట్ట రాజు, మహ్మద్ అలీ, లక్కం శంకర్, మార్క కిరణ్, నాగారం బీరప్ప దేవాలయ చైర్మన్ పోతురాజు కోటి, రాంకొంరు, మోహన్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస కార్యక్రమం



కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి) :

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో లక్ష్మక్కపల్లి గ్రామ పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమాన్ని గురువారం ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ, అంగన్వాడీ టీచర్ గుండెబోయిన ఉపేంద్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోషణ మాస ప్రాముఖ్యతను గర్భిణీలు బాలింతలు పిల్లలకు వివరించారు. అంగన్వాడి సేవలను సద్వినియోగపరచుకోవాలని సూపర్వైజర్ సరళ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శోభారాణి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుమతి, ఆయాలు మైసమ్మ, రేణుక, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)

పరకాల. ప్రజా సమస్యలపై జీవితాంతం పోరాటం చేసిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకే తీరని లోటు అని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు డి.తిరుపతి అన్నారు.పరకాల అమరధామంలో ఏచూరి ఆయన చిత్రపటానికి పరకాల జేపీసీ చైర్మన్ సిరికొండ శ్రీనివాసచారి, కన్వీనర్ ఎడ్ల సుధాకర్, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు, ఆయన మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యారంగ పరిరక్షణ కోసం సమాజ మార్పు కోసం, పోరాటాలు చేసిన ఆయన, దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేసి, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై, అనునిత్యం పోరాటం చేసిన, ఆయన పోరాటాలు చిర స్మరణీయమని, పెట్టుబడిదారీ సామ్రాజ్యవాద విధానాలకు వ్యతిరేకంగా, పోరాటాలు చేసిన, మతోన్మాద విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ దేశ రక్షణ, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం జీవితాంతం కృషిచేసిన ఏచూరి జీవితం ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ. చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ హేమంత్, ప్రజాసంఘాల నాయకులు మాటూరు సతీష్, రాజు, అనిల్, కుమార్, లు పాల్గొన్నారు.



# కడుపునొప్పి భరించలేక రైతు ఆత్మహత్య

పర్వతగిరి, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)

కడుపునొప్పి భరించలేక ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన పర్వతగిరి మండలం చింత నెక్కొండలో చోటుచేసుకుంది. స్థానికుల ప్రకారం ఏడెల్లి రాజు(40) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న రాజు ఈనెల 6న నొప్పి భరించలేక పురుగు మందు తాగాడు. వరంగల్ ఎం జి ఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పర్వతగిరి ఎస్సై భోగం తెలిపారు.

# తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి.**

న్యూ సైన్స్ డిగ్రీ, పి జీ కాలేజ్ హంటర్ రోడ్ అధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ వారి సహకారంతో కళాశాలలో గురువారం రక్తదానశిభిరంను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిదులుగా హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పేసరు విజయచందర్ రెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్ విచ్చేసి ప్రారంభించినారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి ముందుగా రక్తదానం పై విద్యార్థులకు అవగాహనా కల్పించారు. తలసేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని వారికోసం విద్యార్థులు రక్తదాన చేయడం అభినందనీయం అని పేర్కొంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని అన్నారు. ఈ సందర్భంగా రక్తదానం శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి రెడ్ క్రాస్ సొసైటీ పక్షాన వారికి సర్టిఫికేట్ లనుఅందచేసి కళాశాల మేనేజిమెంట్ కు పాలకవర్గం తరుపున కృతజ్ఞతలు తెలియచేసినారు.ఈ రక్తదాన శిబిరం లో కళాశాల డైరెక్టర్ డా. కె. రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. కమలాకర్ , వైస్ ప్రిన్సిపాల్ మధుకర్ లతో పాటు విద్యార్థులు, రెడ్ క్రాస్ డాక్టర్ టి. మదన్ మోహన్ రావు, బ్లడ్ డోనార్ మోటివేటర్ జి. శ్రీనివాస్ మరియు రెడ్ క్రాస్ సిబ్బంది, రక్తదాతలు పాల్గొన్నారు.

# సిపిఎం అగ్రనేత సీతారాం ఏచూరి కన్నుమూత.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజా జ్యోతి)**

భీమదేవరపల్లి. సిపిఎం అగ్రనేత, జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరి తిత్తులలో ఇన్ ఫెక్షన్ తో గత నెల 19 నుండి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతున్న సీతారాం ఏచూరి పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. దీంతో దేశ వ్యాప్తంగా ఆయన మృతితో కమ్యూనిస్టు వర్గాలలో తీవ్ర విషాదం నెలకొంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సీతారాం ఏచూరి అంచెలంచెలుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎదిగారు. 1992 నుండి ఆయన సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులుగా పని చేస్తున్నారు..2005 నుండి 2017 వరకు పార్లమెంటులో రాజ్యసభ సభ్యులుగా సేవలందించారు. ఆయన అకాల మృతి పట్ల మండలంలో సిపిఐ, సిపిఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

# గణేష్ నిమర్జన ప్రదేశాలను పరిశీలించిన సిపి, కలెక్టర్





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి.**

ఈనెల 16వ తేదీన ట్రై సిటీ పరిధిలో నిర్వహించే గణేష్ నిమర్జన కార్యక్రమానికి సంబంధించి హనుమకొండ ప్రాంతంలో గణేష్ ప్రతిమలు నిమర్జనము జరిగే కాజీపేటలోని బంధం చెరువు, హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, హసన్ పర్తి చెరువులను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్వనీ తానాజీ వకాడే, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ లు తిరుమల్, జితేందర్ రెడ్డితో పాటు నీటి పారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, విద్యుత్తు,స్థానిక పోలీస్ అధికారులతో పరిశీంచారు. నిమర్జన కార్యక్రమ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో సిపి, కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా చేశారు. ముఖ్యంగా నిమజ్జన జరిగే ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సిన క్రెన్లు,సిబ్బంది నియామకం, విద్యుత్తు ఏర్పాట్లు, బారికేడ్ల నిర్మాణం, తెప్పల ఏర్పాటు పై సిపి, కలెక్టర్ అధికారులతో చర్చించారు.

# సమన్వయంతో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి..





**– జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి.**

జిల్లాలో జిల్లా పరిషత్, మండల పరిషత్ లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి అధికారులు సమన్వయంతో సకాలంలో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, జడ్పీ ప్రత్యేకాధికారి పి.ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండలోని జిల్లా పరిషత్ హాలులో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 58 అభివృద్ధి పనులకు సంబంధించి రూ. 1.31 కోట్ల నిధులను కేటాయించినట్లు తెలిపారు. తాగునీరు, పారిశుధ్య నిర్వహణలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ లకు అదనపు వనరులు సమకూర్చుకోవడానికి ఉన్న మార్గాలను ఆలోచించాలని అన్నారు. జిల్లా పరిషత్ ఆవరణలో ఉన్న భవనానికి మరమ్మతులు చేయించి సీనియర్ సిటిజన్స్ కోసం డే కేర్ సెంటర్ ను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. మండల, జిల్లా పరిషత్తులలో ఆయా అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో పాటు జిల్లా పరిషత్ కు, మండలాలకు సంబంధిత సాధారణ నిధుల గురించిన వివరాలను, అధికారులు సిబ్బందికి సంబంధించిన వివరాలు, అధికారులు సిబ్బందికి సంబంధించిన జిపిఎఫ్ వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, డిప్యూటీ సీఈవో రవి, ఎంపీడీవోలు, సూపరింటెండెంట్లు, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

# పౌష్టిక ఆహారంతోనే గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం.

**–ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ పుణ్యవతి..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)**



పరకాల. అంగన్వాడి కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారంతోనే గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యమని పరకాల ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ పుణ్యవతి అన్నారు. గురువారం పరకాల మండలం నాగారం గ్రామంలో ఒకటి,రెండు,నాలుగు,ఐదు అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో మహిళా సమైక్య భవనంలో అంగన్వాడీ టీచర్స్ పౌష్టిక ఆహారం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పుణ్యవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా... గ్రామంలో గర్భిణీ దాల్చిన ప్రతి మహిళ ఎవ్వరి పరిధిలో అంగన్వాడీ కేంద్రంలో పేరు నమోదు చేసుకొని పౌష్టిక ఆహారం తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఇంటి పరిసర ప్రాంతాల్లో పండించుకున్న ఆకుకూరలు పండ్లు ఎక్కువగా తినాలని పుట్టే పిల్లలు ఆరోగ్యవంతులుగా పుడతారని తెలియజేశారు.రక్తహీనతతో బాధపడుతున్న కిశోర బాలలకు అంగన్వాడీ కేంద్రాలలో అందించే పౌష్టిక ఆహారం తినిపించాలని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాలలో అందించే ఆహారం పౌష్టిక ఆహారమని వాటిలో అధిక సంఖ్యలో పోషకాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్.మరియు ఏఎన్ఎం.సీఏ.ఆశా వర్కర్లు,ఆయాలు,గర్భిణీలు,బాలింతలు,అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయి.

-పరకాల మండల సమీక్షా సమావేశంలో
-పరకాల ఎమ్మెల్యే రేవూరి.




హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12(ప్రజా జ్యోతి)
పరకాల మండల పరిధిలోని మండల స్థాయి అధికారులు, అన్ని గ్రామాల గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా పని చేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు వారానికి రెండు సార్లు తప్పని సరిగా గ్రామానికి వెళ్లి సమస్యలు గుర్తించి పరిష్కరించాలని అలా చేస్తే వారికి మంచి గుర్తింపు వస్తుందని లేని తీరుకు వారిపై చర్యలు ఉంటాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ, ఈ తహసీల్దారు ఏవీ బాస్కర్, మండల స్థాయి అధికారులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# న్యూ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం

-ముఖ్యఅతిథిగా పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి



నెక్కొండ సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)
నెక్కొండ గ్రామపంచాయతీ లోని నందమూరి నగర్ కాలనీలో న్యూ స్టార్స్ యూత్ అసోసియేషన్ వినాయకుడి వద్ద ఏర్పాటుచేసిన అన్నప్రసాద కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయి కృష్ణ కుసుమ చెన్నకేశవులు చల్ల పాపి రెడ్డి మెరుగు విజయ్ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ఈదునూరు దిలీప్ దంతాల శ్యామ్ యూత్ సభ్యులు మోతె విక్కి కందిక నాని ఆకులపల్లి నరేష్ ఈదునూరి నవీన్ ఈదునూరి సురేష్ సన్నీ బన్నీ టింకు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక తండా నాయక్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి)
స్థానిక మహబూబాబాద్ పట్టణంలోని వినాయక తండా నాయక్ యూత్ ఆధ్వర్యంలో జరిగిన మహా అన్నదానం కార్యక్రమానికి 20 వార్డు పత్తిపాక నందు అతిథులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. పత్తిపాక యువత విశేషంగా పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు. గత 20 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు, భక్తులకు వినాయక తండా అమ్మలక్కలకు మా తోటి స్నేహితులకు అందరికీ పేరుపేరునా వినాయకుడి ఆశీస్సులు కలగాలని కోరుకుంటున్నామని యూత్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ స్వాతి యాకన్న, రామరాజు యాకన్న హతిరం సురేష్ ధర్మ బాలు సురేష్ రవి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# కటిక వాడలో ఘనంగా కుంకుమ పూజ, అన్న ప్రసాద వితరణ



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి):
నగరంలోని రంగశాయిపేటలోని కటికవాడలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం కుంకుమ పూజా కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని గణనాధుని ఆశీస్సులు పొందారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, బాల గంగాధర తిలక్ చిత్ర పటాలతో కూడిన సూక్తులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేట్ గుండు చందన పూర్ణచందర్, ఆర్ వై ఎఫ్ సభ్యులు, రావుల నవీన్, ప్రవీణ్, నరేష్, సురేష్, మహేష్, హరీష్, మధు, రాహుల్, అజయ్, విరాట్, గోగికార్ నర్సోజీ, నాగరాజు, సాయి చంద్, విజయ్, శ్రీకాంత్ నాగరాజు, టీంగిలికార్ శివాజీ మండల చిరంజీవి, రమేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపం వద్ద అన్నదానం.



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి )
భీమదేవరపల్లి గణేష్ మండపం వద్ద మాజీ సర్పంచ్ ఆలూరి రజిత గోపాల్ రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు.గురువారం మండలంలోని వంగర గ్రామంలో విద్యానగర్ కాలనీ లో గణేష్ మండపం దగ్గర తాజా మాజీ సర్పంచ్ ఆలూరి రజిత గోపాల్ రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ నల్లగొని రాజు, వంగర ఎస్సై దివ్య , వంగర గ్రామ పెద్దలు గణపతి దేవునికి ఘనంగా పూజలు చేశారు.అనంతరం మాజీ సర్పంచ్ ఆలూరి రజిత గోపాల్ రెడ్డి అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నలుగుని రాజు ,వంగర ఎస్సై దివ్య, పీవీ మదర్ మోహన్, శ్రీరామోజు మొండయ్య ,తిరుపతిరెడ్డి, నల్ల సతీష్ రెడ్డి ,ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి ,మాజీ వార్డ్ నెంబర్ గిన్నారపు కుమారస్వామి, బత్తిని అశోక్, కొండబత్తిని తిరుపతి ,రఘునాయకుల తిరుపతిరెడ్డి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గణేష్ నిమర్జన ప్రదేశాలను పరిశీలించిన ఏసిపి, ఆర్డిఓ.



హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 12, ప్రజా జ్యోతి.
ఈనెల 16వ తేదీన పరకాల పట్టణంలో నిర్వహించే గణేష్ నిమర్జన కార్యక్రమానికి సంబంధించి గణేష్ ప్రతిమల నిమర్జనము జరిగే చలి వాగు ప్రాజెక్టును పరిశీలించిన పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, ఆర్డీఓ డాక్టర్ కె .నారాయణ, మున్సిపల్ కమిషనర్ కే. నరసింహ, పరకాల సిఐ క్రాంతి కుమార్, ఇరిగేషన్ డి ఇ, పరకాల ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు తదితరులు పరిశీలించడం జరిగింది.

# ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

-అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న మెరుగు అశోక్

వరంగల్ తూర్పు సెప్టెంబర్ 12 ప్రజాజ్యోతి
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 34 డివిజన్ శివనగర్ లోని కార్మిక పరపతి సంఘం దగ్గర రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈరోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 35వ డివిజన్ ఇండిపెండెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ మెరుగు అశోక్ పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమం లో గడ్డం రవి, బి ఆర్ ఎస్ నాయకులు బిళ్ళ రాజు, అంకతి అఖిల్, దిడ్డి రాజేందర్ , గుండెపు శివ, ముప్పారపు అఖిల్, నిఖిల్, మనస్విత్, రాజేష్, అభిషేక్, మహేష్ వర్మ, హరీష్,ఇట్టబోయిన సంతోష్,హితేష్, గొర్రె నాగరాజు, బేరకిషన్, అజయ్, అరవింద్, మరియు కాలనీ మహిళలు దిడ్డి సునీత, బేతి ఉమామహేశ్వరి, మెరుగు సుహాసిని, గడ్డం భవాని, కోతి స్వరూప, రాధికా,మెరుగు పూర్ణ,తదితరులు పాల్గొన్నారు

## గూడూరు పీహెచ్సిలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



**గూడూరు (ప్రజా జ్యోతి)సెప్టెంబర్12 :**
గూడూరు మండలంలోని అయోధ్య పురం గ్రామ పంచాయతీ పీహెచ్సీ లో ఆశాల నెల వారి సమావేశం డాక్టర్ యమునా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .ఇట్టి సమావేశంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ ఈ సీజన్లో ప్రతి ఆశా ప్రతి ఇంటినీ సందర్శించి జ్వర తీవ్రత ఉన్న వారిని గుర్తించి చికిత్స కోసం పీహెచ్సీకి పంపవలెను ప్రతి గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు కు గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బందితోపాటు కలిసి పని చేయాలి ప్రతి వ్యక్తికి పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి చెప్పాలి అన్నారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ యమునా డిపిఎమ్ఓ రవీందర్,లవరాం,హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తం, రాజు,హెచ్ఈవో లోక్య నాయక్ ,పిహెచ్ఎన్ మేరీ,సూపర్వైజర్, స్టాఫ్ హెల్త్ అసిస్టెంట్,ఏ ఎన్ ఎం,ఆశలు పాల్గొనడం జరిగింది.

## ప్రశాంత వాతావరణం లో మిలాద్ ఉన్ నబి పండుగ జరుపుకోవాలి

**-మజీద్ కమిటీ సభ్యులతో డీఎస్పీ సమావేశం**



**భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 12 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ లో గురువారం రోజున డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, మహాదేవపూర్ సిఐ రామచందర్ రావు, ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో మజీద్ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మీలాద్ ఉన్ నభి పండుగ ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని శాంతియుతంగా పండుగను నిర్వహించుకోవాలని, ఇతర పండుగ జరుపుకునే నిర్వాహకులతో గొడవలు పెట్టుకోవద్దని, ఎటువంటి చిన్న సమస్య తలెత్తిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# రైల్వే స్టేషన్ వద్ద 10 కిలోల వెండి పట్టివేత

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**
ఎలాంటి బిల్లులు లేకుండా వెండి ఆభరణాలను తరలిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసిన ఘటన గురువారం ఇంతే హజార్గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఏసిపీ నందిరాం నాయక్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ రైల్వే స్టేషన్ ప్రాంతాల్లో సీఐ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకన్న మరియు ఇంటర్ సెప్టార్ సిబ్బంది సురేందర్, మల్లయ్య కలిసి రైల్వే స్టేషన్ దగ్గర వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రాత్రి 7 గం.ల ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా హ్యాండ్ బ్యాగ్ తో వెళ్తుండగా అక్కడ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద సుమారు 10 కిలోల వెండి కాళ్ళ పట్టీలు ఉన్నాయి. అట్టి వెండి పట్టిలను సిద్దిపేట నుండి తీసుకొస్తున్నారని చెప్పగా, దానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు చూపెట్టకపోవడంతో ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి తమిళనాడు రాష్ట్రం సేలంకి చెందిన ముగ్గురు కన్నన్, మురుగేషన్ మరియు గోకుల్ మరియు సుమారు పది కిలోల వెండి పట్టీలను స్వాధీనపరచుకొని ఇంతేహాజార్ గంజ్ పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు



నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సిఐ ఎం శివకుమార్, ఎస్ఐ వెంకన్న, కానిస్టేబుళ్లు సురేందర్, మల్లయ్య పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి పగడ్బంది ఏర్పాట్లు చేయండి

**– కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**– పోలీస్ కమిషనర్, అదనపు కలెక్టర్లతో కలిసి సమావేశం నిర్వహణ**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్12 (ప్రజాజ్యోతి):**
గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సీపీ అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి సంబందిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గురువారం రోజున గణపతి నిమజ్జన ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుటకు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ సీ.పి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ భద్రత ఏర్పాట్లలో షిఫ్ట్ ల వారీగా విధులు కేటాయించి, బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని సీ.పి అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇరిగేషన్, ఎలక్ట్రికల్, ఆర్ బి, ఫిషరీస్, మునిసిపల్ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిమజ్జన సందర్భంగా ఎలాంటి అవాఛనీయ ఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, గణేష్ నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా శానిటేషన్ తో పాటు తగినంత లైటింగ్, మంచినీటి సౌకర్యం, క్రేన్ ల ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగే విధంగా చూడాలని, చెరువులలో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్ళ అందుబాటులో ఉంచుకోవాలని, అదేవిధంగా పోలీసులతో బందోబస్తు, విద్యుత్, నీటిపారుదల, అగ్నిమాపక శాఖల అధికారులు



వారి పరిధి నుంచి తగు ఏర్పాట్లను చేయాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఎలక్ట్రిసిటీకి సంబంధించిన ఏదైనా అపాయకరమైన సంఘటన లూజ్ వైరింగ్ ఉన్నట్లు గమనించినట్లయితే ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్. 7901628362 కి కాల్ చేసి సంప్రదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నిమజ్జనంలో ఏదైనా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లయితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9154252936 కి కాల్ చేయాలని ఈ సందర్భంగా వారు ప్రజలకు తెలిపారు. నిమజ్జనం సమయంలో పోలీసు వాళ్ళ నియమ నిబంధనలు పాటిస్తూ వారు సూచిన సూచనలు పాటించి ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా గణేష్ ఉత్సవ కమిటీ, భక్తులు, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి షేక్ సలీమ్, మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణవేణి, రెవిన్యూ, పోలీస్, ఆర్అండ్ బి, ఇరిగేషన్, విద్యుత్, మత్స్యశాఖ, బల్దియా సంబంధిత శాఖల అధికారులు, కన్వీనర్ న్యాలకొండ బాస్కర్ రావు, శ్రీరామ్ వెలగందుల రాజు, ఉదయ్ కుమార్, డాక్టర్ సుతారి సతీష్, కె జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లలిత సహస్రనామావళి పారాయణము

**జనగామ జిల్లా సెప్టెంబర్ 12(ప్రజాజ్యోతి):**
స్థానిక స్వర్ణ కళామందిర్ వెనుక రోడ్ లో గల గణేష్ మండపంలో ఈరోజు కోటి పారాయణం లో భాగంగా ఈరోజు గణేష్ మండపం దగ్గర మహిళలందరూ లలిత సహస్ర నామావళి పారాయణం వైభవంగా పారాయణం చేశారు మరియు విష్ణు సహస్రనామావళి పారాయణం లింగాష్టకం మరిన్ని పారాయణాలు మహిళలందరూ ఏక కంఠంతో పారాయణం చేశారు.ఈ పారాయణంలో పాల్గొన్న మహిళలు వనిత, ఉష , వసుంధర , అరుణ, పావని , లలిత ,భవాని, అనిత, రాజేశ్వరి, పావని , శ్రావ్య, దివ్య, సుజాత,పద్మ భాగ్యలక్ష్మి, పద్మ ,రాణి , నీరజ , దివ్య, మంజుల , మహిళలందరూ ఈరోజు పారాయణంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి జై గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తగు సహాయ సహకారాలు అందించారు..

